

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శుక్రవారం 13-02-2026 సంపుటి :02 సంచిక : 124 పేజీలు :04 వెల : 3.00





కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎంత నష్టం జరిగిందో
అంచనా కోసం కమిటీకి బాధ్యతలు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి
కమిటీ నివేదిక అందిన తర్వాతే కాళేశ్వరంపై ఆలోచిస్తాం

3

# నా పక్కన పైరవీకారులు లేరు

## ఉద్యమకారులే ఉన్నారు: కవిత



గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా

3




# రాహుల్‌పై సభా హక్కుల

# తీర్మానానికి కేంద్రం విముఖత

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో ‘సబ్‌స్టాంటివ్ మోషన్’ దాఖలు చేశారు.

3

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి**
**వామపక్ష, ప్రజాసంఘాల నేతల డిమాండ్**
**తెలంగాణ జీవగడ్డ,పెద్దపల్లి**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్తూపం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ, తెలంగాణ ప్రజా ఫ్రంట్,రైతు కూలి సంఘం సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు కనీస వేతనాలు, సమ్మె చేసుకొనే హక్కు, పని గంటల పెంపు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన వీబి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలనీ బడ్జెట్ కేటాయింపులు పూర్తి స్థాయిలో కేంద్రమే భరించాలని, రాష్ట్రాల వాటా పెంపు అంటే చట్టాన్ని ఎత్తివేసే కుట్ర అని అన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో పేదల నడ్డి విరిచే తీసుకువచ్చిన విద్యుత్ సవరణ చట్టం ను రద్దు చేయాలని అన్నారు. అమెరికా తో కుదుర్చుకున్న వ్యవసాయ,వాణిజ్య ఒప్పందాల వాళ్ళ భారత వ్యవసాయ, రైతాంగ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, విద్యుత్ సవరణ చట్టంను భారత వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే అమెరికా తో చేసుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాల నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు.మధ్యభారతం లో జరుగుతున్న ఆదివాసీల హననం ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమరయ్య, తెలంగాణ రైతుకూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలుతురు సదానందం, ఏఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్,సీపీఐఎంఎల్ జిల్లా నాయకులు కోరేపు రాజయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# బైక్ ప్రమాద ఘటన



**ఒకరు మృతి ఇద్దరికి గాయాలు**
**తెలంగాణ జీవగడ్డ, జైపూర్**

మంచిర్యాల జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని జైపూర్ పోలీసులు వెల్లడించారు.రసూల్ పల్లి సమీపంలో గురువారం తెల్లవారుజామున బైక్ అధిక వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు డివైడర్ కు ఢీకొని ప్రమాదం సంభవించినదని స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు.జగిత్యాల జిల్లా మేడిపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి అభి(19) ప్రమాద స్థలంలో అక్కడికక్కడే మరణించగా, పెంబట్ల గ్రామవాసులు పురాణం రవి (22), పస్తం అరుణ్ (22) తీవ్ర గాయాలైనందున ఆస్పత్రికి తరలించామ న్నారు. మృతుని తండ్రి తూర్పాటి అంజి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.

---

# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం



**తెలంగాణ జీవగడ్డ,(ప్రతినిధి, కరీంనగర్)**

మున్సిపల్ ఓట్ల లెక్కింపు శుక్రవారం జరుగనున్నది. జిల్లాలోని కరీంనగర్ కార్పొరేషన్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని ఓట్లను ఎక్కడికక్కడే లెక్కించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటలను చోటుచేసుకోకుండా మూడంచెల భద్రతతో పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఓట్లను ఎస్సారార్ కళాశాలలో, హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హుజురాబాద్ మున్సిపాలిటీ, జమ్మికుంట మున్సిపాలిటీ ఓట్లను జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో, చొప్పదండి మున్సిపాలిటీ ఓట్లను అక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్కించనున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభవుతుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత ప్రతి డివిజన్, వార్డుకు సంబంధించిన ఓట్లను 50కి ఒకటి చొప్పున బెండళ్లు కట్టి ఆ ప్రక్రియ పూర్తికాగానే రౌండ్‌కు వేయి చొప్పున ఓట్ల లెక్కించి రౌండ్ల వారిగా ఫలితాలను ప్రకటిస్తారు. మొత్తం ఓట్ల లెక్కింపు తర్వాత ఫలితాలను ప్రకటించి గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధృవీకరపత్రాలను జారీ చేస్తారు.కరీంనగర్‌లో మధ్యాహ్నం 1 వరకు తొలి ఫలితంకార్పొరేషన్‌లో తొలి ఫలితం మధ్యాహ్నం 1 గంట వరకు, మొత్తం ఫలితాలు సాయంత్రం 5 గంటల వరకు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లోని 66 డివిజన్లలో 3,40,580 ఓటర్లు ఉండగా 2,14,486 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 2,14,486 ఓట్లను లెక్కించేందుకు 66 మంది సూపర్‌వైజర్లు, 120 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లతోపాటు మొత్తం 300 మంది సిబ్బందిని నియమించారు. ఈ కార్పొరేషన్‌లోని 66 డివిజన్లలో మొత్తం 398 మంది అభ్యర్థులు పోటీచేశారు. హుజూరాబాద్ మున్సిపాలిటీలో 29,531 మంది ఓటర్లు ఉండగా, 24,060 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుజురాబాద్‌లోని 30 వార్డుల్లోని ఓట్లను లెక్కించేందుకు 30 టేబుళ్ళను ఏర్పాటు చేశారు. 30 మంది సూపర్‌వైజర్లు, 60 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించారు. జమ్మికుంట మున్సిపాలిటీలోని 30 వార్డులకు సంబంధించిన 27,498 ఓట్లను 30 టేబుళ్ళపై లెక్కిస్తారు. ఇందుకోసం 90 మందిని సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు, సిబ్బందిని నియమించారు. చొప్పదండి మున్సిపాలిటీలో 14 వార్డుల్లో 13,916 మంది ఓటర్లు ఉండగా, 10,960 ఓటు హక్కు వినియోగించుకున్నారు. 14 వార్డుల ఓట్లను లెక్కించేందుకు 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 14 మంది సూపర్‌వైజర్లు, 28 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లను లెక్కింపు కోసం నియమించారు.

---

# వేలాల గట్టు మల్లన్న జాతర ఏర్పాట్లు ముమ్మరం



**పరిశీలించిన జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**
**తెలంగాణ జీవగడ్డ, జైపూర్**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గట్టు మల్లన్న జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.గురువారం ఏసీపీ వెంకటేశ్వర్లు, సిఐ నవీన్ కుమార్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అంచనా ప్రకారం భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేస్తున్నామని ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మూడు రోజులపాటు సాగే జాతర కోసం సుమారు వందకు పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, జాతర పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.జాతరలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వందల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తామన్నారు.డ్రోన్ నిఘా, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ సదుపాయాలతో సురక్షితమైన దర్శనం భక్తులకు కల్పించడం పోలీసువారి ప్రధాన లక్ష్యం అన్నారు.

విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక

## రాహుల్‌పై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు.బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబే అన్నారు అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశారు . ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రసంగంపై బీజేపీ ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో తానే రాజు తానే మంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:**

తెలంగాణలో తానే రాజు తానే మంత్రినని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ఎవరితోనూ పోల్చుకోనని.. తనకు ఎవరూ పోటీ కారన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా 2029లో జమిలి ఎన్నికలు రానున్నాయని ఆయన జోస్యం చెప్పారు. పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని పునరుద్ఘాటించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వడంపై తన మద్దతు ఉంటుందన స్పష్టం చేశారు. త్వరలోనే హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతోందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎంత నష్టం జరిగిందో.. అంచనా కోసం కమిటీకి బాధ్యతలు అప్పగించామని పేర్కొన్నారు. కమిటీ నివేదిక అందిన తర్వాతే కాళేశ్వరంపై ఆలోచిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

**పెండింగ్‌లో పెట్టిన కేంద్రం: సీఎం రేవంత్**

కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రాన్ని కోరామన్నారు రేవంత్ రెడ్డి. కానీ ఈ అంశాన్ని కేంద్రం పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు. ఈ అంశంలో సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మూడు పిల్లర్లు మాత్రమే కూలాయని చెప్పడం పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ లోపల బాంబు పెడితే పైన పేలుతుంది.. కింద కూలదని స్పష్టం చేశారు. మూడు పిల్లర్లా?.. ముప్పయ్ పిల్లర్లా? అనేది కమిటీ నిర్ధారించిన తర్వాత చెబుతామని చెప్పారు. కృష్ణా జలాలపై తాము అడిగినవన్నీ ఇస్తే ఆంధ్రప్రదేశ్‌కి సైతం సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కవిత పార్టీ గురించి తమకు తెలియదన్నారు.

**హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం: తెలంగాణ సీఎం**

ఎన్టీఆర్ జాతీయ నాయకుడని.. ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదు.. జాతీయ సొత్తు అని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తాను వ్యక్తిగతంగా డిమాండ్ చేస్తున్నానన్నారు. ఎన్టీఆర్ గురించి ఎవరైనా తక్కువగా మాట్లాడితే




వారంతా మూర్ఖులు ఎవరు ఉండరన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దత్తపుత్రుడని పునరుద్ఘాటించారు. కాళేశ్వరంపై 48 గంటల్లో విచారణ చేయిస్తామని కిషన్ రెడ్డి గతంలో ప్రకటించారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకూ సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంపై తాము నేరుగా సీబీఐ డైరెక్టర్‌కు లేఖ రాశామని వివరించారు.ఆయన విచారణ తర్వాతే..

**ఒక్కొక్కరికీ నోటీసులు: సీఎం రేవంత్**

జడ్జీలు, జర్నలిస్టులు, రాజకీయ నేతల ఫోన్లు సైతం ట్యాప్ చేశారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కారకుడు ప్రభాకర్‌రావు 20 నెలలపాటు విదేశాలకు పారిపోయారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును స్వదేశానికి తీసుకొచ్చామని వివరించారు. ప్రభాకర్‌రావు విచారణ తర్వాతే ఒక్కొక్కరికీ సిట్ నోటీసులు జారీ చేస్తోందన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎస్ఐబీలో కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ హైకోర్టు.. సుమోటోగా స్వీకరించి విచారణ చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు

# బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత విమర్శలు




గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 12: రాజకీయ పార్టీని తాను కచ్చితంగా స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కవిత.తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు.గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాలరాయబడ్డాయన్నారు.ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. చిన్న వారికి లాభం జరగలేదని తెలిపారు. కానీ మెగా కృష్ణారెడ్డి మాత్రమే కుబేరుడు అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు.అలాగే ఉద్యమకారులకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలంటూ ప్రొఫెసర్ కోదండరాంకు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. ప్రో.కోదండరాం, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరుల లాంటి వారి వల్లే సీఎం రేవంత్ రెడ్డిని ఉద్యమకారులు నమ్మారన్నారు. అయితే రెండేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రో.కోదండరాంను ఈ సందర్భంగా కవిత సూటిగా ప్రశ్నించారు.ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సంక్షేమ బోర్డు ప్రకటన చేయాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో 25 శాతం కోటాను ఉద్యమకారుల పిల్లలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.






# మార్చి మొదటివారంలో
# సతీ లీలావతి

లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ జంటగా నటించిన సినిమా 'సతీ లీలావతి' . తాతినేని సత్య దర్శకత్వంలో ఈ సినిమాను నాగ మోహన్ నిర్మించారు. మార్చి 6న ఈ మూవీని విడుదల చేయబోతున్నట్టు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు.ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ, "సతీ లీలావతి మూవీని ప్రారంభించినప్పుడు నేను గర్భవతిని. కేవలం మూడు నెలల్లోనే షూటింగ్ పూర్తి చేశాను. దర్శక, నిర్మాతల సపోర్ట్ వల్లే నేను నటించగలిగాను. సప్తగిరి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. దేవ్ మోహన్ గారి నటన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఇది పూర్తిగా వినోదాత్మక చిత్రం. ఈ సినిమాను చూసి పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. తాతినేని సత్య మాట్లాడుతూ, 'కమల్ హాసన్ గారు చేసిన 'సతీ లీలావతి'తో మాత్రం నా సినిమాని పోల్చను. అయితే అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను తీశాను' అని చెప్పారు.'పాత 'సతీ లీలావతి' ఎంత పెద్ద హిట్ అయ్యిందో ఈ సినిమా కూడా అంత హిట్ కావాలని కోరుకుంటున్నా'నని నటుడు సప్తగిరి అన్నారు. నిర్మాతగా తనకిది మొదటి చిత్రమని, ఈ సినిమా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నానని, వరల్డ్ వైడ్ మార్చి 6న సినిమాను విడుదల చేయబోతున్నామని నిర్మాత నాగ మోహన్ చెప్పారు. ఇందులో నరేష్, వీటీవీ గణేష్, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.

